క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఎంపీ ఈటల పరామర్శ



కమలాపూర్ : మండలంలోని గూడూరు తోపాటు పలు గ్రామాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దామెరలో బీజేపీ నాయకులు..

దామెర : మండలంలోని కోగిల్వాయికి చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి తండ్రి మాధవరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాధవరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఉన్నారు.

ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు



కమలాపూర్ : కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన చేశారు. ఏఎంసీ చైర్ పర్సన్ ఝాన్సీరవీందర్, కాంగ్రెస్ నాయకులు రమేశ్‌గౌడ్, రాజిరెడ్డి, భిక్షపతి, కనుకరత్నం, విష్ణుదాసు వంశీధర్‌రావు, ప్రభాకర్, మొగిలయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రసాద్, పర్శరాములు, రాములు, సదానందం, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, రోహిత్ పాల్గొన్నారు.

ప్రశాంత్ జన్మదిన వేడుకలు



శాయంపేట : శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ రమేశ్, నాయకులు గణేశ్, సారయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

'ఇందిరమ్మ' లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత

పర్వతగిరి : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు తెలిపారు. మండలంలోని కల్లెడలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు జరగలేదని తెలిపారు. ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నాయకత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు నాయకులు, కార్యకర్తలు ఎవరినీ డబ్బులు అడిగిన దాఖలాలేవని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు మొరం, ఇసుక తరలింపులో లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో నాయకులు గొడుగు భిక్షపతి, పిన్నింటి సునీల్‌రావు, భాస్కర్, గొర్రె దేవేందర్, మహ్మద్ అలీ, వెంకన్న పాల్గొన్నారు.

నేడు గోపూజలు

హన్మకొండ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా శనివారం గోపూజలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు హనుమకొండ బాలసముద్రం కూరగాయల మార్కెట్‌లోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయం వద్ద కార్యక్రమ ప్రచార బ్యానర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మిగణపతి దేవాలయంలో శనివారం గోపూజ చేయనున్నట్లు వివరించారు. పట్టణంలోని భక్తులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ కనపర్తి రఘువీర్, మార్కెట్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



పరకాల : క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



ఆత్మకూరు : తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ధర్మసాగర్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సదానందం



ఎల్కతుర్తి : పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో 79 అడుగుల భారీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ అఫ్రిన్ సుల్తానా

రెపరెపలాడిన జాతీయ జెండా

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. అలాగే శాయంపేట మండలంలోని గంగిరేణిగూడెంలో మహిళా రైతులు పొలంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేయగా గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఆత్మకూరు, నడికూడ, దామెర, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు మండల కేంద్రాల్లోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ ఎండాను ఆవిష్కరించి 'భారత్ మాతాకి జై' అంటూ నినాదాలు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



ధర్మసాగర్ : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ



ధర్మసాగర్ : జెండా ఆవిష్కరిస్తున్న సీఐ ప్రవీణ్ కుమార్



శాయంపేట : సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో..



కమలాపూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



శాయంపేట : కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు



వేలేరు : జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై సురేష్



ఎల్కతుర్తి : పోలీస్‌స్టేషన్‌లో..



కమలాపూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



ఐనవోలు : తహసీల్దార్ కార్యాలయంలో..



ఐనవోలు : ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



ఆత్మకూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

● రూ.9,055 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాల స్వాధీనం



పట్టుబడిన నగదు, సెల్‌ఫోన్లు

ఎల్కతుర్తి : మండలంలోని దండేపల్లి గ్రామ శివారులో గల ఓ కుంట కట్టపై పేకాడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లి శివారులో కొంతమంది పేకాడుతున్నారని సమాచారం వచ్చిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎల్లబోయిన రాజు, ఎల్లబోయిన శ్రీనివాస్, పట్టెం రాజు, లోకిని భద్రయ్య, చిలుక దేవేందర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలు, పేక ముక్కలతో పాటు రూ.9,055 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో సిబ్బంది విట్టల్‌రావు, భాస్కర్‌రెడ్డి, సుమన్, అఖిల్ పాల్గొన్నట్లు తెలిపారు.

ఉత్తమ చేనేత కార్మికులకు సన్మానం



శాయంపేట : మండలంలో కొప్పుల చేనేత సహకార సంఘంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చేనేత కార్మికులు దాసరి మార్కండేయ, వంగరి శృతిని శుక్రవారం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల మధుసూదన్, మాజీ ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ చేనేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. సంఘం చైర్మన్ కుమారస్వామి, కార్మికులు, పద్మశాలీలు పాల్గొన్నారు.

మాందారిపేట పాఠశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు



ఫెన్సింగ్ ప్రారంభిస్తున్న ఆదిరెడ్డి, తదితరులు

శాయంపేట : మండలంలోని మాందారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోతుల బెడదతో విద్యార్థులు భయాందోళనకు గురౌతున్నారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థి కేతిపల్లి ఆదిరెడ్డితో పాటు గ్రామ పెద్దలు కలిసి రూ.1.50లక్షలు జమచేశారు. దీంతో పాఠశాల మొదటి అంతస్తుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా మైదానాన్ని చదును చేయించి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఫెన్సింగ్‌ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందించినట్లు చెప్పారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు. గ్రామ పెద్దలు మల్లారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకటరమణారెడ్డి, యాదవరెడ్డి, మహేందర్‌రెడ్డి, వీరారెడ్డి, ఈశ్వరయ్య, రమేశ్, భూపతిరెడ్డి, రమణయ్య, కొమురయ్య, రోహిణి పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మతల్లి బోనాలు



ఆత్మకూరు : బోనాలతో వెళ్తున్న మహిళలు



పరకాల : బోనాలతో నృత్యం చేస్తున్న భక్తులు

ఆత్మకూరు : మండలంలో పోచమ్మతల్లి బోనాల వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బోనాలు, చీర సారె, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పరకాలలో..

పరకాల : పట్టణంలో శుక్రవారం పోచమ్మ బోనాల కోలాహలం సంతరించుకుంది. భూపాలపల్లి రోడ్డులోని పోచమ్మ గుడి వద్దకు భక్తులు బోనాలతో చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు ఊరేగింపులు, నృత్యాలతో అంబేడ్కర్ కూడలి నుంచి హుజూరాబాద్ రోడ్డులోని పోచమ్మ గుడికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

గౌరవ వందనానికి హాజరుకాని పోలీసులు



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కణలో కనిపించని పోలీసులు

దామెర : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయంలో శుక్రవారం జరిగిన జాతీయ పతాకావిష్కరణలో గౌరవ వందనం చేసేందుకు పోలీసులు హాజరు గాకపోవడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక పోలీసులు హాజరై వందనం సమర్పించాల్సి ఉంటుంది. కానీ పోలీసులు హాజరు గాకపోవడంతో తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం పోలీసులు వచ్చారని తెలిపారు.

దాతల సహకారం విద్యార్థులకు గొప్పవరం

వేలేరు : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకురావడం విద్యార్థులకు గొప్ప వరమని షోడాషపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం కొమురెల్లి అన్నారు. గతంలో మన ఊరు–మన బడి పథకంలో ప్రారంభించిన అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు రావడం లేదని గుత్తేదారు పనులు పూర్తిచేయని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గడ్డి రవియాదవ్–రేఖ దంపతులు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. తరగతి గదుల నిర్మాణాలను స్వంత ఖర్చులతో పూర్తి చేయిస్తానని కలెక్టర్ అనుమతి తీసుకుని రూ.5 లక్షలు ఖర్చు చేసి పాఠశాలలో మరమ్మతులు, కిటికీలు, కరెంట్, ఫ్యాన్లు, టాయిలెట్స్, ఇతర సౌకర్యాలు కల్పించడం, అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వీలుగా ఓ ప్రైవేట్ టీచర్‌ను నియమించడం, పిట్టలగూడెం విద్యార్థులకు ఆటో సౌకర్య కల్పించడం అభినందనీయమని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, యూనిఫాం అందించడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దాత రవియాదవ్ ఈ సందర్భంగా సూచించారు.

రూ.10 వేల నగదు పురస్కారం అందజేత



ఐనవోలు : మండలంలోని కేజీబీవీలో పదో తరగతి చదివిన ఎస్.సిరీ 569 మార్కులు సాధించిన విషయం తెలిసిందే. కాగా జిల్లా టాపర్‌గా నిలువగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈఓ వాసంతి రూ.10నగదు పురస్కారం అందించినట్లు జీఈసీఓ సునీత తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల అందజేత



ఐనవోలు : మండలంలోని గర్మిళ్లపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు నర్సింహారెడ్డి రూ.10 వేల విలువచేసే టై, బెల్ట్, బ్యాడ్జిలను విద్యార్థులకు అందజేశారు. నర్సింహారెడ్డిని హెచ్‌ఎం పింగిళి రజిత, ఏఏపీసీ చైర్ పర్సన్ మహబూబీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు అభినందించారు.

శ్వేతార్కుడికి ప్రత్యేక అలంకరణ

కాజీపేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. మూడు రంగులతో అలంకరించిన శ్వేతార్కుడిని భక్తులు దర్శించుకున్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

దుగ్గొండి : యువత రాజకీయాల్లోకి రావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని గుడ్డేల్గులపల్లికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు చాపర్తి రాజు, కోమాండ్ల రాజు, ఎడ్డె వీరన్న, కుమారస్వామి, ముప్పారపు రాజన్న, తదితరులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో శుక్రవారం చేరగా వారికి రాణాప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో యువతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. యువ నాయకత్వమే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. రాష్ట్రంలో పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. యువత పార్టీలో చేరి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీజేపీని బలోపేతం చేస్తానే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, నాయకులు చిరంజీవి, మధు, విఘ్నేశ్, నరేశ్, వేణుమాధవ్, ప్రభాకర్, జగదీశ్, శ్రీను, బానోతు రమేశ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోస ఎమ్మెల్యేకు కనిపించడం లేదా?

● మాజీ ఎమ్మెల్యే తాటికొండ ఫైర్



ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వేలేరు : సరిపడా యూరియా దొరకపోవడంతో రైతులు గోస పడుతున్నారని, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ పనులను పక్కనపెట్టి యూరియా కోసం పొద్దంతా పడిగాపులు కాస్తున్నారని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరానికి ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మొద్దునిద్ర వీడాలని విమర్శించారు. మండలంలో విష జ్వరాలు, డెంగీ కేసులు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్నిగ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పీటీజీ వెంకటేశ్వర్లు, తిరుపతి, మహేందర్, జాని, వెంకన్న తదితరులు ఉన్నారు.

చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లను బహూకరిస్తున్న సభ్యులు

శాయంపేట : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మండలంలోని గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–2025 విద్యా సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం ఆ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. పదో తరగతిలో 600 మార్కుల గాను 484 మార్కులు సాధించి మొదటి ర్యాంక్ సాధించిన బొమ్మకంటి హర్షిత్‌కు డాక్టర్ తిరునగిరి మనోహర్‌స్వామి రూ.1500 నగదుతో పాటు సర్టిఫికెట్, షీల్డ్‌ను అందించారు. అలాగే 461 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన సుద్దాల శివసాయికి బొమ్మకంటి సురేష్ వెయ్యి రూపాయల నగదుతో పాటు సర్టిఫికెట్, షీల్డ్‌ను అందించి అభినందించారు.

108 వాహనాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ



శాయంపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గల 108 అంబులెన్స్ వాహనాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందులు, స్ట్రెక్చర్, ఆక్సిజన్ సిలెండర్ లెవల్స్‌ను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హనుమకొండ జిల్లా 108 ఇన్‌చార్జ్ ఈఎమ్‌ఈ శ్రీనివాస్, ఈఎమ్‌టీ బాలు, పైలట్ పూర్ణచందర్ ఉన్నారు.